


గన్నేరువరంలో కరపత్రాలను పంచుతూ ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



శంకరపట్నం: కన్నాపూర్‌లో కల్లాల వద్ద ప్రచారం చేస్తున్న సర్పంచ్ వెంకటరమణారెడ్డి తదితరులు

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణ చీకటి
- కారుగుర్తుకు ఓటు వేసి రసమయి బాలకిషన్‌ను గెలిపించాలి
- మానకొండూర్ నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణుల విస్తృత ప్రచారం



ఇల్లంతకుంట : వల్లంపట్లలో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇల్లంతకుంట, నవంబర్ 8: తెలంగాణలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఆ పార్టీ నాయకులు ప్రజలను అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా రసమయి బాలకిషన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కందికట్కూర్, వంతడుపుల గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. యాభై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి జాడ కనబడలేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీరు, 24 గంటల విద్యుత్తు అందుతున్నాయని, రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణ చీకటి మయమవుతుందని ప్రజలు గుర్తించాలన్నారు. మానకొండూర్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న రసమయి బాలకిషన్‌ను మూడో సారి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో సర్పంచులు కట్ట వెంకట్‌రెడ్డి, ముత్యం అమర్‌గౌడ్, నాయకులు నవీన్‌రెడ్డి ఉన్నారు.

***గన్నేరువరంలో..***

గన్నేరువరం నవంబర్ 8: మండలంలోని పారువెల్ల, ఖాసీంపేట, మాదాపూర్, చీమలకుంటపల్లి, గన్నేరువరం గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి, మ్యానిఫెస్టోలోని అంశాలను ఓటర్లకు వివరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను మూడోసారి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు గంప వెంకన్న, నాయకులు మోహన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, చంద్రారెడ్డి, బూర వెంకటేశ్వర్, న్యాత సుధాకర్, కొమురయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



తిమ్మాపూర్: మహాత్మానగర్‌లో ప్రచారం చేస్తున్న కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి తదితరులు

***తిమ్మాపూర్‌లో..***

తిమ్మాపూర్, నవంబర్ 8: మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో బీఆర్ఎస్ మానకొండూర్ అభ్యర్థి రసమయి బాలకిషన్‌కు మద్దతుగా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. మహాత్మానగర్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

***శంకరపట్నంలో..***

శంకరపట్నం, నవంబర్ 8: మండలంలోని ధర్మారం, ఎరడపల్లి, కొత్తగట్టు, కన్నాపూర్, కేశవపట్నం, తాడికల్, లింగాపూర్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. ఓటర్ల వద్దకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ఎమ్మెల్యేగా డాక్టర్ రసమయి బాలకిషన్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలు పంచి పెట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంట మహిపాల్, సర్పంచులు కాటం వెంకటరమణారెడ్డి, చుక్కల రవి, రంజిత్‌రావు, కిషన్‌రావు, అనూష, ఉప సర్పంచ్ భూర్తుల సదయ్య, హన్మంతు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలపై అవగాహన



మానకొండూర్: మాక్‌పోలింగ్‌పై అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

మానకొండూర్, నవంబర్ 8: మండల కేంద్రంలోని చాణక్య ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం ఎన్నికలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ, యంత్రాంగం పనితీరును ఉపాధ్యాయులు వివరించారు. అనంతరం మాక్‌పోలింగ్ నిర్వహించి హెడ్‌బాయ్, హెడ్‌గర్ల్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆడెపు రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలి




మాట్లాడుతున్న రమేశ్ రెడ్డి

తిమ్మాపూర్, నవంబర్8: మండలంలోని ఎల్ఎండీ కాలనీలో గల శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశం పొందిన మొదటి సంవత్సరం విద్యార్థులకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యా సంస్థల చైర్మన్ ముద్దసాని రమేశ్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. వృత్తి నైపుణ్యం పెంపొందించుకుంటే ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగం సాధించవచ్చన్నారు. కళాశాల వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత

తిమ్మాపూర్, నవంబర్ 8: అక్రమంగా ద్విచక్రవాహనంపై మద్యం రవాణా చేస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ సీఐ ఇంద్రప్రసాద్ అదుపులోకి తీసుకున్నారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. మానకొండూర్ మండలం కొండపలకల గ్రామ శివారులో ఎక్సైజ్ పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా గుర్రం మహేందర్ అనే వ్యక్తి తన ద్విచక్రవాహనంపై 27 మద్యం సీసాలను పెట్టుకొని ఇంటింటా తిరుగుతూ అమ్మడానికి వెళుతున్న క్రమంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎన్నికల నియమావళి నేపథ్యంలో పరిమితికి మించి మద్యం తీసుకెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ ఇంద్రప్రసాద్ తెలిపారు. అలాగే అక్రమ మద్యం రవాణా, అమ్మకాలు.. గంజాయి రవాణా చేస్తే ఎక్సైజ్ సీఐ 80192 63862 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. సీఐ ఇంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన తనిఖీల్లో ఎస్ఐలు సరిత, శ్రీకాంత్, సిబ్బంది కొండల్ రెడ్డి, రాజేశం, నరేశ్, రజిత పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

- ఎమ్మెల్యే రసమయి సమక్షంలో గులాబీ కండువా కప్పుకొన్న 150 మంది రాజాపూర్ వాసులు



శంకరపట్నం: మానకొండూర్‌లో బీఆర్ఎస్‌లో చేరిన మహిళలతో ఎమ్మెల్యే డాక్టర్ రసమయి, తదితరులు



శంకరపట్నం: లింగాపూర్‌లో బీఆర్ఎస్‌లో చేరిన యువకులతో సీనియర్ నాయకుడు సతీశ్‌రెడ్డి

శంకరపట్నం, నవంబర్ 8: మండలంలోని రాజాపూర్ గ్రామస్తులు భారీగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బుధవారం మానకొండూర్‌లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు నివాసంలో దాదాపు 150 మంది పలు పార్టీలకు చెందిన యువకులు, మహిళలు, సీనియర్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరగా, వారికి ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారితో సమావేశమై పార్టీ గెలుపునకు కృషి చేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, జడ్పీటీసీ లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పులికోట రమేశ్, బీఆర్ఎస్ నాయకుడు గడ్డం నాగరాజు, సర్పంచులు కోండ్ర రాజయ్య, దాసారపు భద్రయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ వీరస్వామి, బీఆర్ఎస్ నాయకులు నర్సింహారెడ్డి, మాతంగి లక్ష్మయ్య, గుర్రం శ్రీకాంత్, అలీమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



తిమ్మాపూర్: నుస్తులాపూర్‌లో బీఆర్ఎస్‌లో చేరిన మాలసంఘం నాయకులతో రావుల రమేశ్

***లింగాపూర్‌లో..***

శంకరపట్నం, నవంబర్ 8: మండలంలోని లింగాపూర్ గ్రామంలో బుధవారం దాదాపు 50 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ సీనియర్ నాయకుడు ఉమ్మెంతల సతీశ్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సతీశ్‌రెడ్డి మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పాటు నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై యువకులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా రసమయి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ చొడమల్ల వీరస్వామి, ఆర్‌బీఎస్ జిల్లా సభ్యుడు అంతం తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు అలీమొద్దీన్, బీఆర్ఎస్ నాయకులు అంతం కృష్ణారెడ్డి, తూముల శ్యాంరావు, అంతం రాజిరెడ్డి, నెలవేని మహేశ్ పాల్గొన్నారు.

**నుస్తులాపూర్‌లో..**

తిమ్మాపూర్, నవంబర్ 8: మండలంలోని నుస్తులాపూర్ గ్రామ మాల సంఘం నాయకులు బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రావుల రమేశ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దళితుల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని చెప్పారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని.. ఎన్నికల్లో ఆయనను మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు కష్టపడాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బేతి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పురం బాబు, దొంత రమేశ్, మాల సంఘం నాయకులు, కులస్తులు పాల్గొన్నారు.